గొల్లకురుమల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట


పటాన్‌చెరు: గొర్రెల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి


ఝరాసంగం: గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు


సంగారెడ్డి మున్సిపాలిటీ: గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

పటాన్‌చెరు: గొల్లకురుమల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా శనివారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ, బండ్లగూడ, రామచంద్రాపురం డివిజన్లకు సంబంధించిన 12 మంది లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గొల్లకురుమలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిందని వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, పశు వైద్యాధికారి వంశీకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కంది(సంగారెడ్డి): మండల కేంద్రంలో శనివారం ఎంపీపీ సరళాపుల్లారెడ్డి, జెడ్పీటీసీ కొండల్‌రెడ్డి కలిసి రెండో విడతలో భాగంగా లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గొల్లకురుమల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు.ఆత్మకమిటీ చైర్మన్ కృష్ణగౌడ్, కంది సర్పంచ్ విమలవీరేశం, బీఆర్ఎస్ మండల నాయకులు మధుసూదన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మండల పశువైద్యాధికారి ఇర్ఫాన్ సిద్ధిఖీ పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి

ఝరాసంగం(జహీరాబాద్): ప్రభుత్వం అందించే గొర్రెల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మండల పరిధిలోని కృష్ణాపూర్ గ్రామంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌తో గొర్రెలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గొల్ల కురుమలు ఆర్థికంగా అభివృద్ధి చేందేందుకే ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రజాప్రతినిధులు జగదీశ్వర్, అమర్జిత్, విజయేందర్‌రెడ్డి, నాయకులు ఢిల్లీ వసంత్, గుండప్ప, ఇజ్రాయిల్ బాబి, సంతోష్‌కుమార్ పాటిల్, ఎజాజ్ బాబా పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

సంగారెడ్డి మున్సిపాలిటీ: అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. చౌటకూరు మండల కేంద్రంలో శనివారం గొల్లకురుమలకు గొర్రెలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యేను గొంగడితో సన్మానించి గొర్రెపిల్లను బహూకరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్, కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.


కంది: గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ సరళ

క్లుప్తంగా

బీఆర్ఎస్‌లో చేరికలు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

వట్‌పల్లి(అందోల్): ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. పుల్కల్ మండలంలోని ఎస్ ఇటిక్యాల సర్పంచ్ రాధయ్య ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, వార్డుసభ్యులతో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా వట్‌పల్లి మండలంలోని పోతులబోగుడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సంగిశెట్టి, తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వరము చైర్మన్ వీరారెడ్డి, అందోల్, పుల్కల్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, ముద్దాయిపేట విజయ్‌కుమార్, ఎత్తిపోతల పథకం చైర్మన్ లింగాగౌడ్, పట్టణ మాజీ అధ్యక్షుడు వెంకటేశం పాల్గొన్నారు.

బీడీఎల్ సీఐగా రవీందర్‌రెడ్డి


రవీందర్‌రెడ్డి

పటాన్‌చెరు టౌన్: బీడీఎల్ సీఐగా పనిచేస్తున్న వినాయక్‌రెడ్డి ఇటీవల బదిలీపై రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. ఖాళీగా ఉన్న ఆయన స్థానంలో శనివారం హైదరాబాద్ రేంజ్‌లో వేటింగ్‌లో ఉన్న రవీందర్‌రెడ్డి భానూర్–బీడీఎల్ సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు పరిరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలని సూచించారు.

పాఠశాల సందర్శన


మాట్లాడుతున్న ఎంఈఓ భీమ్‌సింగ్

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని మన్‌సాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ భీమ్‌సింగ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, బాలాజీ, యూసుఫ్, శైలజ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఖేడ్ ఇన్‌చార్జి ఆర్డీఓగా పాండు

నారాయణఖేడ్: నారాయణఖేడ్ ఆర్డీఓగా జోగిపేట ఆర్డీఓ పాండుకు ఇన్‌చార్జిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఖేడ్ ఆర్డీఓగా పనిచేసిన అంబదాస్ రాజేశ్వర్ నెలక్రితం మెదక్ ఆర్డీఓగా బదిలీ కాగా ఆయన స్థానంలో నర్సింహమూర్తిని ఇక్కడకు బదిలీ చేసినా ఆయన ఇక్కడ విధుల్లో చేరని కారణంగా అంబదాస్ రాజేశ్వర్ రిలీవ్ కాలేదు. తాజాగా నర్సింహమూర్తిని జగిత్యాల ఆర్డీఓగా బదిలీ చేయగా అంబదాస్ రాజేశ్వర్ ఇక్కడినుంచి రిలీవ్ అయి మెదక్ ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించారు. దీంతో జోగిపేట ఆర్డీఓ పాండుకు ఇక్కడి అదనపు బాధ్యతలు అప్పగించారు.

సంగారెడ్డి రూరల్ ఎస్‌ఐగా రాజేశ్ నాయక్


రాజేశ్ నాయక్

కంది(సంగారెడ్డి): సంగారెడ్డిరూరల్ ఎస్‌ఐగా రాజేశ్ నాయక్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంద్రకరణ్ నుంచి బదిలీపై వచ్చారు. పటాన్‌చెరు మండలంలోని బానూర్ ఎస్‌ఐగా పనిచేస్తున్న మహేశ్వర్ రెడ్డి ఇంద్రకరణ్ కు బదిలీ అయ్యారు.

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం

జహీరాబాద్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మండలంలోని బూచనెల్లి గ్రామంలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం నేత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఢిల్లీ వసంత్, ఆత్మ చైర్మన్ పెంటారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాములు, మచ్చేందర్, తాజొద్దీన్, రాజు, అబ్బాస్, బాబీ, జనార్ధన్, దత్తు, శ్రీనివాస్, సుధాకర్, గౌసొద్దీన్, శంకర్, రత్నం, బక్కప్ప పాల్గొన్నారు.

ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి

సంగారెడ్డి టౌన్: గృహ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలని మెడ్విన్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మాన పోర్ట్ సోషల్ ఇన్స్టిట్యూట్ సహకారంతో శనివారం పోస్టుకార్డు ద్వారా గృహ కార్మిక మహిళలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో చైల్డ్ లైన్ కౌన్సిలర్ ప్రశాంతి, డొమెస్టిక్ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి


నోటుపుస్తకాలను అందజేస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ రాములుగౌడ్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కృషి చేస్తానని తెల్లాపూర్ మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ రాములుగౌడ్ అన్నారు. శనివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల నాగులపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు నోటుపుస్తకాలను అందజేశారు. కౌన్సిలర్ శంషాబాద్ రాజు, ప్రధానోపాధ్యాయులు పోచయ్య, ఉపాధ్యాయులు మురళీధర్, శ్రీనివాస్ రాథోడ్, ప్రకాష్, జ్యోతిపాల్గొన్నారు.

కార్పొరేటర్ చేతుల మీదుగా పుస్తకాలు అందజేత

రామచంద్రాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో కార్పొరేటర్ పుష్పనగేష్ విద్యార్థులకు నోటుపుస్తకాలను అందజేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలన్నారు.

ఉత్తమ పోలీసు సేవా పతకాలకు ఎంపిక

కల్హేర్(నారాయణఖేడ్)సంగారెడ్డి టౌన్: పోలీసుశాఖలో పనిచేస్తున్న అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ సేవా పతకాలు దక్కాయి. సిర్గాపూర్ మండలం కడ్పల్ గ్రామానికి చెందిన ఎండీ ఉస్మాన్ కామారెడ్డి క్రైం బ్రాంచిలో ఎస్‌ఐగా పనిచేస్తున్నారు. కల్హేర్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసిన విజయ్‌కుమార్ ఇటీవల సంగారెడ్డి రూరల్ పోలీస్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. క్రైం బ్రాంచీ ఎస్‌ఐ ఎండీ ఉస్మాన్, హెడ్‌కానిస్టేబుల్ విజయ్ కుమార్‌కు ఉత్తమ సేవా పతకాలు దక్కాయి.


ఎండీ ఉస్మాన్


విజయ్‌కుమార్

నేడు బోనాలు

సంగారెడ్డి మున్సిపాలిటీ: ఈ నెల 16న ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాలు నిర్వహించనున్నట్లు సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు మురళీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, ఉపాధ్యక్షుడు తిరుమలరావు, కోశాధికారి కృష్ణ, ప్రచార కార్యదర్శి ఆర్కే రామకృష్ణ, సభ్యులు కొట్లాపూర్ శ్రీనివాస్, వెంకన్న, రాములు, నర్సింలు పాల్గొన్నారు.

అరవింద్‌రెడ్డికి నివాళి


అరవింద్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ప్రముఖులు

కోహీర్(జహీరాబాద్): కోహీర్ మాజీ జెడ్పీటీసీ చేర్యాగడి పీఏసీఎస్ మాజీ చైర్మన్ దివంగత బీఆర్ఎస్ నాయకులు అరవింద్‌రెడ్డికి శనివారం మండలంలోని పోతిరెడ్డిపల్లి వ్యవసాయ క్షేత్రంలోని అరవింద్‌రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించారు. టీఎస్ఎంఎస్ ఐడీసీ చైర్మన్ డాక్టర్ ఎర్రోల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ ప్రవంతిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ పాల్గొన్నారు.

మార్కెటింగ్ రంగంపై అవగాహన తప్పనిసరి

జహీరాబాద్: రైతులు పండించిన పంటను మార్కెట్‌కు తరలించే విషయంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించేందుకు ఉద్యానవనశాఖ అధికారి అనూషరెడ్డి ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. మండలంలోని రంజోల్ గ్రామంలోని రైతువేదికలో ఉద్యానవన, వ్యవసాయ శాఖ సంయుక్తంగా కోల్డ్ స్పేస్ అగ్రోటెక్ సహకారంతో ఆలుగడ్డ, అరటి, బొప్పాయి ఉత్పత్తుల ఎగుమతులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండ్ల తోటల రైతులు తమకు అనువుగా ఉన్న ప్రాంతాలకు ఉత్పత్తులను తరలించుకుని లబ్ది పొందాలని సూచించారు. ఇందుకు గాను తమ సహకారం అందిస్తామన్నారు. అగ్రోటెక్ సంస్థ ప్రతినిధి నర్సింహారాజు మాట్లాడుతూ తమతో అవగాహన ఒప్పందం చేసుకున్న రైతులతో అరటి, ఆలుగడ్డ పంట ఉత్పత్తులను కొనుగోలు చేసి విదేశాలకు ఎగుమతి చేసి రైతులకు సరైన లాభాలు వచ్చే విధంగా సహకారం అందిస్తామని వివరించారు. ఏఈఓ ప్రదీప్‌కుమార్, ఆగ్రో సంస్థ ప్రతినిధులు నర్సింహారాజు, సంజీవరెడ్డి, కనకరాజు, రైతులు నారాయణరెడ్డి, శ్రీనివాస్, సంజీవరెడ్డి, రాములు, నల్లా నాగిరెడ్డి, అశోక్, దేవదానం, మల్లేశం పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఉద్యానవన అధికారి అనూషరెడ్డి


పటాన్‌చెరు టౌన్: బోనాల ఊరేగింపులో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



నారాయణఖేడ్: నియో ప్రగతి పాఠశాలలో బోనాలతో విద్యార్థినులు, ఉపాధ్యాయులు

వైభవంగా బోనాలు

జిల్లావ్యాప్తంగా బోనాల పండగను శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.


రామచంద్రాపురం(పటాన్‌చెరు): బోనాలతో మహిళలు


జహీరాబాద్: అమ్మవారికి పూజలు చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

జహీరాబాద్ డిపో నుంచి గాణగాపూర్‌కు బస్సు సౌకర్యం

జహీరాబాద్ టౌన్: అమావాస్య పురస్కరించుకుని కర్నాటక రాష్ట్రంలోని దత్తాత్రేయస్వామి పవిత్ర పుణ్యక్షేత్రమైన గాణగాపూర్‌కు జహీరాబాద్ డిపో నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ రజనీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 ఉదయం 6.30 గంటలు మొదటి బస్సు, 8.30 గంటలకు రెండవ బస్సు బయలుదేరి వెళ్తుందన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి


మొక్క నాటుతున్న ఎంపీఓ మహేందర్‌రెడ్డి

కంది(సంగారెడ్డి): :హరితహారంలో భాగంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీఓ మహేందర్ రెడ్డి సూచించారు. శనివారం మండల పరిధిలోని ఎర్దనూర్ రహదారిపై ఎవెన్యూ ప్లాంటేషన్ నిర్వహించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు

సంక్షిప్త వార్తలు

◆ **తల్లిదండ్రులు బాధ్యతతో మెలగాలి**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): ఉపాధ్యాయులే కాకుండా తల్లిదండ్రులు సైతం పిల్లల పట్ల బాధ్యతతో మెలిగినప్పుడే విద్యార్థులు చదువులో రాణిస్తారని ఎంఈఓ దండు అంజయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని నందికంది ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు కాన్వోపాత్ర, సీఆర్పీలు రాజేశ్వర్, ఝాన్సీ రాణి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

◆ **ఎల్‌ఓసీ అందజేత**

నారాయణఖేడ్: హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని పలుగు తండాకు చెందిన నగేష్‌నాయక్‌కు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.2.50లక్షల ఎల్‌ఓసీ బాధితుడి తండ్రి నేనావత్ కిషన్‌నాయక్‌కు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కుమారుడు, బీఆర్ఎస్ నాయకులు రోషన్‌రెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, ఖేడ్ మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్, సిర్గాపూర్ ఎంపీపీ జార మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రమేష్ చౌహాన్‌లు శనివారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

◆ **పంచాయతీ కార్మికుల వినూత్న నిరసన**

రాయికోడ్(అందోల్): ఎంపీడీఓ కార్యాలయ ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం 10వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా కార్మికులు మోకాళ్లపై నిల్చుని నరసన వ్యక్తం చేశారు. సమ్మెలో కార్మికులు సత్యయ్య, నీరంజన్, నాగన్న, నింగయ్య, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ టౌన్: మొగుడంపల్లి మండల కేంద్రంలో శనివారం సమ్మెలో భాగంగా గ్రామ పంచాయతీ కార్మికులు శనివారం వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. సమ్మెకు సీఐటీయూ నాయకులు సంఘీభావం తెలిపారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి మహిపాల్, పంచాయతీ కార్మిక సంఘం నాయకులు రాజు, రాబర్ట్, ఏసప్ప, కమలమ్మ, రమేష్ పాల్గొన్నారు.

◆ **నిత్యావసర సరుకుల పంపిణీ**

నారాయణఖేడ్: మనూరు మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సుక్కమ్మ భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో గ్రామానికి చెందిన చందర్, కాశీనాథ్ సిద్దిపేట జిల్లాలోని ఉదయ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరేందర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో నెలకు సరిపడా నిత్యావసర సరుకులను ఫౌండేషన్ తరపున అంజాగౌడ్, నరేందర్, గోపాల్‌రెడ్డి, సల్మాన్, దత్తు, నర్సింహులు, అనిల్ గ్రామానికి వెళ్లి మృతుడి భార్య సుక్కమ్మకు అందజేశారు.

◆ **బోనాలఉత్సవాలకు ఏర్పాట్లు**

పటాన్‌చెరు టౌన్: డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ,సాయి గణేష్ కాలనీలో ఆదివారం జరగనున్న బోనాల ఉత్సవాలకు దేవాలయాల వద్ద ఏర్పాట్లు చేసినట్లు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ తెలిపారు. శనివారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బోనాల ఉత్సవాలు జరిగే కాలనీలలోని ఆలయాల పరిసరాలను శుభ్రం చేయించారు.

◆ **సీసీ రోడ్డు పనులు ప్రారంభం**

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని గుంజోటి గ్రామంలో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ చెన్నమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చంద్రప్ప, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ **విద్యార్థులకు బ్యాగుల అందజేత**

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల మండలంలోని మొల్లగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, రాజ్‌గోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ **ఎమ్మెల్యేను కలిసిన సీఐ రాజు**

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ టౌన్ సీఐగా పదవి బాధ్యతలను స్వీకరించిన సీఐ రాజు శనివారం ఎమ్మెల్యే మాణిక్‌రావును క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు సీఐకి సూచించారు.

◆ **శృంగేరి శక్తిపీఠం దర్శించుకున్న నీలం మధు**

పటాన్‌చెరు టౌన్: కర్నాటక రాష్ట్రంలోని శృంగేరి శక్తి పీఠంలోని శారదాదేవి అమ్మవారిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ మూడోసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రార్థించినట్లు తెలిపారు.

◆ **59 జీఓ దరఖాస్తుల పరిశీలన**

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని ఖాజీపల్లి గ్రామంలో 181 సర్వేనంబర్‌లో నిరుపేదలు 59జీఓ కింద ఇళ్ల క్రమబద్ధీకరణకు 62 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అందోల్ తహశీల్దార్ వెంకటేశం ఆధ్వర్యంలో శనివారం ఇళ్లను పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. వీఆర్ఏ బాలయ్య, సిబ్బంది అలీ పాల్గొన్నారు.

◆ **సీసీ రోడ్డు పనులు ప్రారంభం**

ఝరాసంగం(జహీరాబాద్): మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో సర్పంచ్ లక్ష్మీబాయి సీసీ రోడ్డు పనులు శనివారం ప్రారంభించారు. ఉపసర్పంచ్ రవి, నాయకులు శంకర్, రాజ్ కుమార్, దశరథ్, చంద్రప్ప, రఘు, కృష్ణ, ప్రకాష్ పాల్గొన్నారు.

◆ **యువజన కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం**

జహీరాబాద్ టౌన్: యువజన కాంగ్రెస్ నాయకులు రంజోల్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ప్రచార కమిటీ నియోజకవర్గం ఇన్‌చార్జి మహేష్ దేశ్‌ముఖ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున్, జిల్లా కార్యదర్శి రాజునాయక్, నాయకులు బబ్లు, నరేష్ కుమార్ పాల్గొన్నారు.

◆ **రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి**

కల్హేర్(నారాయణఖేడ్): రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓలు సతీష్, భాస్కర్, కృష్ణావేణి, సంతోష రైతులకు సూచించారు. శనివారం కల్హేర్, కృష్ణాపూర్, మార్డి, నాగధర్‌లో రైతుబీమా దరఖాస్తులు స్వీకరించారు.

◆ **కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం**

జిన్నారం(పటాన్‌చెరు): కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని లక్ష్మీపతిగూడెం గ్రామంలోని బీఆర్ఎస్‌కు చెందిన మైనార్టీలు, యువకులు కాటా శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీపీ రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

◆ **కల్హేర్ పోలీస్టేషన్ తనిఖీ**

కల్హేర్(నారాయణఖేడ్): శాంతి భద్రతలు కాపాడేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటామని కంగ్టి సీఐ హన్మంత్ తెలిపారు. శనివారం కల్హేర్ పోలీస్టేషన్ తనిఖీ చేశారు. అనంతరం ఇటీవల బదిలీపై వచ్చిన హన్మంత్‌ను ఆత్మచైర్మన్ రాంసింగ్, జెడ్పీటీసీ నర్సింహరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుర్రపు జలందర్ కలిసి సన్మానించారు. ఎస్‌ఐ ప్రశాంత్‌కుమార్, మండల కోఆప్షన్ సభ్యులు ఘని, సర్పంచ్ కిష్టారెడ్డి, నాయకులు నర్సని సుధాకర్ పాల్గొన్నారు.

◆ **తల్లిదండ్రులతో సమావేశం**

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలోని సిర్గాపూర్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శంకర్ మాట్లాడుతూ విద్యార్థుల చదువుల కోసం తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శివకుమార్‌స్వామి, టీచర్లు మహేశ్వర్‌రావు, రహీం, తుకరాం తదితరులు పాల్గొన్నారు.